# ప్రేమచేసిన నిర్ణయం

వి. లక్ష్మణరావు



"మనిషిలో మానవత్వాన్ని నిలిపేది ఆ పసితన మేరా !", హాస్టల్ ఇనుప మంచానికి పట్టిన నల్లుల్ని టిక్–ట్వెంటీతో వధిస్తూ అన్నాడు మెడికో రాఘవరావు రూమ్‌మేట్ రామస్వామితో.

"ఒరే ! ప్రేమంటే ఎంత నమ్మకంరా నీకు ! రేపు సుబ్బలక్ష్మి నీ కన్యాయం చేసి పెద్దాళ్ళు చూసిన సంబంధం ఒప్పేసుకుని నీకు హ్యాండిచ్చేస్తే ఏమవుతావురా నువ్వు !"

"పెత్రిడీన్..."

"ఆగాగు, ఫైనలియర్ సిలబస్‌కంటే ఆసక్తిగా చదువుతున్నావు నార్కొటిక్స్ గురించి. ఒరే ! ఆడదాన్ని ప్రేమించడాన్ని మించిన పాపం లేదురా, నమ్మకాన్ని మించిన వెర్రి లేదురా ! నో, ఒక మంచి స్నేహితుడు ఈ వ్యామోహంలో పడి భవిష్యత్తును నాశనం చేసుకోవడం చూస్తూ నేను భరించలేనురా !", మెడికల్ డిక్షనరీ టేబిల్‌మీద పెడుతూ అన్నాడు రామస్వామి.

"ఒరే ! ఎనాటమీ గోల్డ్ మెడల్ కొట్టేసేవు, వెంట్రుకవాసిలో నన్ను తలదన్నిన మొనగాడి వయ్యావు ! శరీరం గురించి తెలిసినంతగా నీకు మనసు గురించి తెలీదురా ! మనిషిని మృగాన్ని వేరుచేసి మనిషిని ఉన్నత స్థానంలో ఉంచేదే మనసురా ! మనసు పడ్డం జరిగిన తర్వాత మరువడం ప్రాణం ఉండగా జరిగే పని కాదురా ! ఐ లవ్ హర్, ఐ నో షి వుడ్ నాట్ లెట్‌మి డౌన్. ఈ పరీక్షలయిన వెంటనే వుయ్ బోత్ గో టు హర్ పేరంట్సు.. "

"ఒరే ! ఆమె కులంవేరు, ఆస్తిపరురాలు. ఆ కులంలో మనుషులకు కంటే సంపదకే ఎక్కువ విలువరా ! నువ్వు ... యు ఆర్ ఎ సెంటిమెంటల్ ఫూల్, ఎ చైల్డ్ ... వద్దురా మునిగిపోక ముందే బయటపడరా ! ఆ గర్విష్టికి నీకూ పొత్తు కుదరదురా ! ఆ తల నీలాలేకాదు, మనిషికూడా బిరుసేరా ! లాస్ట్ ఇయర్ సంగతి మరచిపోకురా !"

రాఘవరావు గట్టిగా నవ్వేడు. రూమ్ బయట కెళ్ళి టిక్ – ఇరవై స్ప్రేయర్‌ని స్టోరు రూమ్‌లో పడేసి తిరిగివచ్చాడు. నవ్వుతూనే ఉన్నాడు.

"ఒరే, నీ కిష్టంలేని వాటిని నవ్వుతో కొట్టి పారేస్తావు. కవిగా, రచయితగా, డాక్టరుగా గొప్పవాడివవుతావని, మాతో చదువుకున్నవాడు రాఘవరావని గొప్పగాచెప్పుకు తిరగాలని అనుకుంటున్న మన ఫ్రెండ్స్ సర్కిల్‌కి అన్యాయం చెయ్యకురా. షి సూన్ విల్ బికమ్ ఎ టర్మగంట్ వుమన్ !"

"రేపు ఏదో ఆపదవస్తుందని ఊహించి ఈనాటి నుంచే ఇష్టంనుంచి పారిపో ప్రయత్నించడం జీవితమంటే సదవగాహన లేకపోవడంరా రామూ ! ఈ జీవితం శాశ్వతమనుకుంటూ రేపటి పేరుతో, భవిష్యత్తు పేరుతో ప్రస్తుతాన్ని విస్మరించడం ప్రస్తుతంలో సందేహాలతో బాధపడడం ఆలోచనా రాహిత్య ఫలితంరా, ఎబ్సెన్స్ ఆఫ్ ప్రోపర్ ఫిలాసఫీ ఆఫ్ లైఫ్. ఇంక మన ఫ్రెండ్స్ సర్కిల్ ఆశ లంటావా? దేశానికి సేవచేసి గొప్పవాళ్ళైనవాళ్ళు, శాస్త్రప్రపంచంలో విప్లవాలకు కారణమయిన ప్రముఖ శాస్త్రజ్ఞులు గొప్పవాళ్ళ మవుతామనుకుని అయిన వాళ్ళు కాదురా ! అయినా నాకు గొప్పవాడ్నవడానికి కావలసిన కొన్ని లక్షణాలు లేవు. అయామ్ ఎ సెన్సువలిస్ట్. ఇంద్రియాలకి లోబడి బ్రతికేవాళ్ళు గొప్ప కార్యాల్ని సాధించలేరురా !"

"ఉత్తది, వాదానికంటున్నావు. నీ మోడెస్టీ నీచేత పచ్చి అబద్ధాలను చెప్పిస్తోంది. ఇంద్రియాలకి బానిసవా నువ్వు ? ఒరే రాఘవా ! ఇంకెవరైనా నమ్మేసేవారేరా, నాకు తెలుసురా, ఎంత కఠోర నియమాలకు బద్ధుడుగా..."

"రామూ ! నీ మనియార్డరు వచ్చిందా ?"

"మనియార్డరనేముంది ! నాదగ్గర డబ్బు ఎప్పుడూ ఉంటుందని నీకు తెలుసుగా. మా నాన్న ఎకౌంట్‌లో వెయ్యికి బాలన్స్ తగ్గకుండా చూడమని బ్యాంకర్‌కి స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ఇచ్చి వెళ్ళాడు !"

"గుడ్ ! ఐ ఎన్వీ యు ఎండ్ యువర్ డార్లింగ్ ఫాదర్ ! నాకో వంద కావాలిరా !"

"ఒరే, రెండొందలూ ఖర్చు చేసేశావా ? మనీఆర్డర్లు వచ్చి రెండ్రోజులే కదురా అయింది !"

"రామూ ! డబ్బును, బుర్రలోకి వచ్చిన ఆలోచనను దాచకూడదురా ! భారతదేశ పారమార్థిక

సంపదలో చక్రానికి చాలా ప్రాముఖ్యముంది. లెట్ మనీ సర్క్యులేట్, చేతులు మారుతూపోతేనేరా డబ్బుకందం, దేశానికి లాభం ఐ వాంట్ టు టేక్ సుబ్బు టు హోటల్ సన్ అండ్ సాండ్ బ్యూటిఫుల్ డేన్సర్, స్వీట్ — చిట్టర్ లిక్కర్స్, గుడ్ ఫుడ్.."

"రాఘవా! పదిహేను రోజుల క్రిందటే మెడిసన్ బాస్ నీకు వార్నింగ్ ఇచ్చాడు. మరచి పోయావా ?"

"హి ఈజ్ టూ గుడ్ అండ్ కైండ్ టు సీ ది స్ట్రాంగ్ పాయింట్స్ ఆఫ్ మై బాడీ! ఈ శరీరానికి ఏం ఫరవాలేదురా!"

"తిరిగి తీర్చవంటే ఇస్తానురా, మొదటిసారి అడుగుతున్నావు "

"తీర్చను, ఓ కె. నవ్ ఐ మస్ట్ గెట్ రడీ. ఒరే, ఎలానూ ట్రెడిషనల్ విడో టైపేగా నువ్వు, ఇదో . ఈ కథ చదివి తప్పులు దిద్ది మార్చాల్సిన అవుసరం ఉంటే చెప్పు!"

"ఒరే! ఒక్కోసారి నీ మాటలు వింటూంటే నాకు ఏడుపొస్తోందిరా! ఇన్నాళ్ళనుంచి నువ్వు వ్రాసిన రచనలు చదువుతున్నాను. ఆల్ట్రెయిట్ తప్ప ఏనాడైనా సూచనలివ్వడం, తప్పులు దిద్దడం చేసేనురా ?"

"అప్పిస్తున్నావుగా, ఆదరంగా నా రచనల్ని చదువుతున్నావుగా, "మా రాఘవ, మా రాఘవ" అంటూ మనాళ్ళ దగ్గర నా డబ్బా వాయిస్తున్నావుగా! ఒరే రామూ! నీ అంత మంచివాళ్ళు ఎప్పుడోనాడు చెడ్డకు కంటక ప్రాయులయి కోరి హాని చేసుకుంటార్రా ఐ హేవ్ ఫెయిత్ ఇన్ యువర్ జడ్జిమెంట్, ప్లీజ్! శ్రమ అనుకోకుండా చదివి నీ అభిప్రాయం చెప్పరా . . ఆఁ ఇదో, బయటుంటే ఏ తల మాసినవాడో పట్టుకుపోతాడని లోనపెట్టేను. బొంబే వెళ్ళిన ఫ్రెండ్ ప్రామిస్ చేసినట్టే రెండు స్కైత్‌లు తెచ్చాడు. వన్ ఫర్ యూ అండ్ వన్ ఫర్ మీ!"

"గ్రేట్, యూ ఆర్ ఎ లవ్‌లీ ఫ్రెండ్‌రా. మోస్ట్ డిపెండబుల్ ..."

"ఇంక నే వెళ్తాను. తీరిక సమయాల్లో చదివే ఆ భాగవతాది పురాణాలను ఈ సాయంత్రానికి ప్రక్కనపెట్టి నా కథ చదువు. నెలకు నాలుగైనా వ్రాయకపోతే తీర్చలేని అప్పులు చెయ్యాల్సివస్తుంది!"

రాఘవరావు రూమునుంచి వెళ్ళిన పది నిముషాలకు ఎవరో తలుపుకొడితే రామస్వామి చదువుతున్న కథను ప్రక్కనపెట్టి తుండుగుడ్డతో ముఖాన్ని తుడుచుకుని తలుపు తీసేడు.

"సార్! రాఘవరావుగారు ఉన్నారా సార్!"

"లేడు, రేపటివరకూ రాడనే చెప్పాలి. ఏం కావాలి ?"

"ఇదుగోటిసార్, ఈ చిల్లర ఇచ్చేయండిసార్! జీతం కట్టడానికి నూరు రూపాయల నోటిచ్చారు. జీతం కట్టగా మిగిలిన డబ్బులు సార్! ఆయనకు ఇచ్చేయండి!"

రామస్వామికి షాకు తగిలినట్టయింది. నోట మాటరాక చిల్లర తీసుకుని ఆ అబ్బాయి వెను తిరగగానే తలుపుమూసి, మంచంమ్మీద వాలి ఆలోచనల్లో పడ్డాడు

* * *

"సుబ్బూ! యూ ఆర్ వెరీ అన్ కైండ్, మీ అమ్మాయిలు డెన్‌కిలా రావడమే. ."

"షటప్! డెన్ అనకు, నిన్ను రమ్మన్న దెవరు ?"

"నోరు మూయించడమేగాని ఈనాగావళీనీళ్ళు తాగినవాడికి నోరుమూయడం అలవాటు లేదు, రాదు కాని.... " ముసిరిన చీకట్లి ఎడ్వాంటేజ్ తీసుకుని సుబ్బులక్ష్మి భుజాన్ని ఒక చేత్తో గట్టిగా పట్టుకుని ముఖంమీదకు వంగి గాఢంగా ముద్దుపెట్టుకున్నాడు. పరవశించిపోయిన సుబ్బులక్ష్మి పెదాలని తెరిచి మరీ మధువులందించింది.

"యూ ఆర్ ఎ నాటీ బోయ్! లెట్ అవర్ లవ్ ఎండ్ వితౌట్ మ్యారేజ్!", దీపం దగ్గరవడంతో ఆ కాంతి పడి మెరుస్తున్న పలువరసను బయటపెడుతూ నవ్వింది. రాఘవరావు భుజాల చుట్టూ చేతిని చుట్టి నవ్వింది.

"ఐ యామ్ మాడ్లీ ఇన్ లవ్ విత్ యూ డైమండ్ ఏస్!" అంది, డైమండ్ ఏస్ రాఘవరావు పెన్ నేమ్స్‌లో ఒకటి.

"బట్ రామస్వామి హేజ్ వెరీ పూర్ ఇంప్రెషన్ ఎబౌట్ యు, మై డాళింగ్ సుబ్బూ!"

"ఓహో, దట్ ట్రడిషనల్ విడో, మా ఊరివాడేగా, గోదావరి నీళ్ళు తాగి అంత ఆడారితనాన్ని లోన నింపుకున్న మగాళ్ళు అరుదు. పూర్ ఫెలో ఐ పిటీ హిమ్! ఆ ఫూల్ శేఖరానికి చెంపదెబ్బతో బుద్ధి చెప్పినసుంచి నేనంటే ఒక రాక్షసినన్న అభిప్రాయాన్ని పెంచుకున్నాడు రామస్వామి. ఐ నో దట్, బట్ ఐ హేవ్ రిగార్డ్ ఫర్ హిమ్. హి ఈజ్ ఎ గుడ్ స్టూడెంట్ అండ్ ఎ జంటిల్మెన్."

"థాంక్యూ! మీ ఇద్దరి వైరంమధ్య నేనెక్కడ నలిగిపోతానో అని భయపడుతూ..."

"నోరు మూసుకోండి జాక్‌పాట్‌గారూ! మీరా భయపడడం, భయానికే మీరంటే భయం!" బుగ్గను గిల్లుతూ అంది సుబ్బులక్ష్మి.

జాక్‌పాట్ మరో పెన్ నేమ్.

"మరీ మధ్యలో ఇంట్రవల్ లేకుంటే ముద్దు చల్లగా, చప్పగా ఉంటుంది. బట్ ఫర్ యువర్ సేక్!" దీపం దూరమయింది. మరో దీపం దూరంలో ఉంది. చీకటి మరో అవకాశం ఇచ్చింది. ఈసారి ముద్దుతోపాటు లేతపెదాలమీద చిన్నగా గాటువేసి కాని వదలలేదు రాఘవరావు.


"యు ఆర్ క్రూయల్, యూ మిడిల్ డ్రాప్!" ముఖంలో కోపాన్ని అభినయిస్తూ అంది సుబ్బులక్ష్మి.


మిడిల్ డ్రాప్ మరో పెన్ నేమ్.

"ఏయ్ ఓపెన్ జోకర్! నువ్విలా ముద్దు పెడుతున్నప్పుడు బాస్ సాయికృష్ణ చూసాడనుకో, చూసేడని నీకు తెలిసిందనుకో ఎలా ఉంటుంది నీ ముఖం, నీలో కదిలే కంగారు ?" ఓపెన్ జోకర్ మరో పెన్ నేమ్.

సాయికృష్ణ మెడిసెన్ ప్రొఫెసర్, నడివయస్కుడు. సాయీకృష్ణ పెట్ స్టూడెంటు రాఘవరావు. రాఘవరావు వెళ్ళి — "సాయీకృష్ణ గారూ! మీ ఇల్లు నా పేర వ్రాయండి!" అంటే మారు మాట లేకుండా రాసిచ్చేస్తాడు సాయీకృష్ణ.

రాఘవరావంటే అంత అభిమానం. అందుకు రాఘవరావు ప్రతిభే కాకుండా మరో కారణం ఉంది. ప్రొఫెసర్ సాయీకృష్ణ ఫారిన్ టూర్ వెళ్ళినపుడు సాయీకృష్ణ కుమార్తె పదేళ్ళఅమ్మాయికి సడన్‌గా జబ్బు చేసింది. ఇన్‌స్టెంట్ డయోగ్నసిస్ చేసి చిన్న సర్జరీతో ఆమె ప్రాణాన్ని కాపాడాడు, తెలిసిన సర్జన్ నర్సింగ్ హోమ్‌కి వెంటనే పేషెంటును తీసికెళ్ళి.



# వివాహ వేదిక

(ప్రకటనదారులకు క్రొత్త అవకాశం)

రోజు రోజుకు సాంఘిక వ్యవస్థ, వివాహ తీరుతెన్నులు మారుతున్నవి. మారుతున్న ధోరణులకనుగుణంగా వివాహ సంబంధాల గూర్చి తగు సమాచారము సేకరించుటలో క్లిష్టత, త్రిప్పట, వ్యయం అధికమవుతున్నవి.

వధూవరుల కొరకు సమాచారము పత్రిక ద్వారా అందజేసుకోవడం వల్ల కొంత ఈ సమస్యకు పరిష్కారము కాగలదు. ఈ దృష్టితోనే ఆంధ్రపత్రిక (దినపత్రిక)లో వధూవరులను గూర్చిన ఒక ప్రకటనల వేదికను ప్రచురించదలచినాము. మామూలుగా అయ్యే చార్జీలపై 50% రాయితీతో అంటే మామూలు సంగ్రహ ప్రకటనలకు లైనుకు రూ.6లు చార్జీకి బదులు ఈ ప్రత్యేక కాలంలో లైనుకు రు 3-00 వంతున చార్జి వుంటుంది. (లైనులో సుమారు 15-16 అక్షరములు ఇమడగలవు) నాలుగు లైన్లకు తక్కువ లేకుండా ప్రకటన వుండాలి.

మీ ప్రకటన విషయము + చార్జీలను మని ఆర్డరు/డ్రాఫ్టు ద్వారా జతపరచి (బాక్స్ నెంబరు కోరేవారు అదనంగా రూ.6లు చెల్లించాలి)

**ఆంధ్రపత్రిక**

గాంధీనగరం, విజయవాడ-3

లేదా

బషీర్ బాగ్, హైదరాబాద్-29కు

పంపవచ్చును.






ముద్దులకూతురు ప్రాణాన్ని కాపాడిన రాఘవరావంటే ప్రొఫెసర్ సాయీకృష్ణ దృష్టిలో ఆ రఘురాముని అవతారమే !

"ఏయ్ ఆటో వద్దు, బస్సులో వెళ్దాం !"

"పిసినారితనం మీ గోదావరి నీళ్ళు త్రాగిన జనాలకే! నథింగ్ డూయింగ్! ఆటోలో ప్రయాణం వెచ్చగా ఉంటుంది. ఫ్రింజ్ బెనిఫిట్స్ ఎన్నో, చేసి చూపించినప్పుడే తెలిసేది !"

"ఐ డోంట్ ఫీల్ లైక్ మేరీయింగ్ ఎ స్పెండ్ థ్రిఫ్ట్ లైక్ యూ !"

"మాంచి పిసినిగొట్టుకోసం పేపర్లో ప్రకటన వేయించి పెళ్ళి చేసుకుందువుగాని కాని, గెట్ ఇన్‌సైడ్", ఆగిన ఆటోలోకి ఇద్దరూ ఎక్కి కూర్చున్నారు. మెత్తని సుబ్బులక్ష్మి తొడలు తగుల్తుంటే చక్కిలిగింతలు పెడుతున్నట్టయి మాట్లాడం మరచిపోయినట్టు సైలెంట్‌గా కూర్చున్నాడు.

"సార్ ! ఎక్కడకు వెళ్ళాలి?" స్టార్ట్ చేస్తూ అడిగేడు ఆటో డ్రైవర్.

"సన్ అండ్ సాండ్" గొంతులో చిరాకు ధ్వనిస్తుండగా అన్నాడు. చెప్పడానికి ముందుకు వంగి వెనక్కు వాలుతున్నప్పుడు సుబ్బులక్ష్మి పరువపు పొంగులు వీపుకు తగిలి షాక్ తగిలినట్టయింది రాఘవరావుకు.

"ఓహో ! ఫ్రింజ్ బెనిఫిట్స్ అంటే ఇవా ?" రాఘవరావు తొడను గిచ్చుతూ అంది సుబ్బలక్ష్మి.

రాబోయే కేకను ప్రయత్నంమీద అణచి రాఘవరావు రెసిప్రొకేట్ చేసేడు. సుబ్బలక్ష్మి కేక సైలన్సర్ లేని ఆటో శబ్దంలో కలసిపోయింది.

"ఆల్ కౌంట్ ! మొన్న ఫ్రెండ్స్ సర్కిల్ రచయితలు గ్రూప్ ఫొటోలో నువ్వు చేసిన పని .. నో నిన్ను పెళ్ళి చేసుకుని భరించడం కష్టమయ్యే నాగావళీ ?" ఆల్ కౌంట్ రాఘవరావు మరో పెన్ నేమ్.

"ఏం చేసేను ?", జడను ప్రక్కకు తీసి మెడ వెనుక నున్ననిదనాన్ని వ్రేళ్ళతో రాస్తూ అన్నాడు. చేయిని తీసి చేత్తో గట్టిగా పట్టుకుని అంది సుబ్బలక్ష్మి "ఓహో! తెలియనట్టు నటించు, నాలిక పైన పెట్టావు, ఫొటోలో స్పష్టంగా కనుపించింది..."

గట్టిగా నవ్వడం ప్రారంభించాడు రాఘవరావు. ఆంత శబ్దంలోను కూడా ఆటో డ్రైవర్‌ను వెనక్కు తిరిగేట్టు చేసింది నవ్వు.

"అలానే పడిపోయిందా... ఆ టైముకి ఫోర్త్ ఇయర్ వనజ మనం కూర్చున్న చోటుకు కొంచెం దూరంనుంచి వెళ్తోంది. నన్ను చూసి వెక్కిరింపుగా ముఖం చిట్లించింది. తిరిగి నేను అదే పని నాకు తోచిన రీతిలో చేసేను. ఆ క్షణానికే ఆ ఫొటోగ్రాఫర్ క్లిక్ కొడతాడని నాకేం తెలుసు !" తిరిగి నవ్వడం ప్రారంభించేడు.

"వాట్ ఈజ్ బిట్‌వీన్ యూ అండ్ దట్ వనజా ?"

"షి యీజ్ మై ఫ్రెన్, ఫ్రెండ్, అంతే!"

"నమ్మేచ్చా!"

"సుబ్బా! నా మటుకు నాకు ఎంతమందిని ప్రేమించడానికైనా మనస్సుంది. విశాలమైన హృదయముంది. కాని ఈ సంఘం ఉంది చూసేవూ, ఉత్త చుప్పనాతి తీరు దానిది. అందుకనే మై వన్ అండ్ ఒన్లీ లవ్ ఈజ్ యూ, దటీస్ మిస్. సుబ్బులక్ష్మి, ది బ్యూటీ క్వీన్ ఆఫ్ ది మెడికల్ క్లాస్ !"

"మరి రాగిణి చాలా అందంగా ఉంటుందన్నావు లాస్ట్ వీక్ !"

"ఇప్పుడూ అంటాను. అందంగా ఉన్న వాళ్ళందరు బ్యూటీ క్వీన్స్ అవుతారేమిటి ? ఆ టైటిల్‌కి నువ్వే అర్హురాలవని మా కన్సిడర్డ్ ఒపీనియన్, ఒ.కె !"

"రేపు ఆ రాగిణితో ఇలానే ఆటోలో వెళ్ళడం జరిగితే ఆ రాగిణితో కూడా ఇదే డైలాగ్ చెప్తావు. యు ఆర్ ఎ ప్లేబాయ్ !"

"సుబ్బా! వాడు, నా స్నేహితుడు. నేనంటే ప్రాణం పెట్టేవాడు . రామస్వామి, నీతో పొత్తు ఎందుకొద్దన్నాడో ఇప్పుడు బోధపడుతోంది. అనుమానం తొలుత పుట్టి . . "

"సార్ ! హోటలొచ్చింది సార్ !"

ఇద్దరూ దిగేరు. సుబ్బలక్ష్మి మీటర్ని చూసి డబ్బు తియ్యడానికి పర్సు తెరువబోయింది.

"ఆగండి మేడమ్! నాగావళీ నీళ్ళు త్రాగిన వాళ్ళు ఆడాళ్ళచేత బిల్లులు చెల్లించనీయరు. డేటింగ్ అంటే అర్థం అబ్బాయి ఖర్చులు పెట్టుకోవాలని! ఈ దేశంలో ఆ పదం ఉపయోగించక పోయినా జరగాల్సింది అలానే. ఓ. కె. !"

"ఏడ్చినట్టుంది ఉన్న నాలుగు డబ్బులు ఇలా తగలేసి షేవింగ్ బ్లేడు కొనుక్కోడానికైనా డబ్బులు లేక విరాగిలా బైరాగిలా గెడ్డం పెంచుకుని తిరగడానికా!"

"ఏం సుబ్బా! మహా జోరుగా కామెంట్ చేస్తున్నావు, పెళ్ళయిన తర్వాత పోషణ బాధ్యత నువ్వే వహిస్తావా ?"

"ముందు లోపలికి పద, నాకు భలే ఆకలీ దాహమూ..."

# సం'కుల' సమరం

సజాతి ధృవాల వికర్షణ అయస్కాంత సిద్ధాంతం
సజాతి వ్యక్తుల సమీకరణ అధునాతన వేదాంతం
కులం బురదలో పల్లెటూళ్ళు
కులం వరదలో చదువుల గుళ్ళు
రాజకీయాలు కులంగాడి పాలెగాళ్ళు
ఈ కుల పంకంలో సమతా సౌభ్రాత్రాలు మేడిపళ్ళు
కులం కిలం పట్టిన సమాజం పాత్రం
సామరస్య పాయసం చెయ్యడానికి అపాత్రం
ఇంకా ఏదో పంచుతామనేవాళ్ళు, వంచుతామనేవాళ్ళు
నాయకులా ? — కాదు నయవంచకులు !
మోహినీవారసులు !!

— 'పైడిపాల'

"సారీ! సారీ! పద, పద. లెటజ్ సిట్ హియర్, దిస్ ఈజ్ ఎ కోజీ కార్నర్ !" రాఘవరావు సుబ్బులక్ష్మిని కూర్చోమని తనూ కూర్చున్నాడు.

"ఈ హోటళ్ళంటే నీకెందుకింత వెర్రి అభిమానం రఘూ !"

"ఎందుకా ? జీవితం దుఃఖభూయిష్టం అన్నారు భారతీయ తత్త్వవేత్తలు. .జీవితం అనుభవించి ఆనందించడానికే అన్నాడు ఉమర్‌ఖయాం. దుఃఖాలను దూరంగా ఉంచి సుఖాల్లో మునిగి తేలడానికి అవకాశానిచ్చే కేంద్రాలు ఇవే అన్న నమ్మకం నాది. అందుకే అప్పు చేసైనా సరే వీలైనప్పుడల్లా ఇక్కడకు వస్తాను. చూడు చల్లదనం మేనికి, మనసుకు హాయినిస్తుంది. మ్యూజిక్ వీనులకు విందు చేస్తుంది. ఆహారం ఆత్మారాముడికి సంతృప్తి నిస్తుంది. డాన్సర్ ఇచ్చే ఆనందం ఒక పాకెట్.. సరే! తమరేం తీసుకుంటారు ? బీర్, స్కాచ్, బ్రాందీ, రమ్, జిన్ షాంపైన్ ... ... "

"చాల్లే, పెద్ద జోకే చేసేవు కాని... "

మెనూకార్డు చూస్తూ మధ్యలోనే వాక్యాన్ని ఆపేసింది సుబ్బులక్ష్మి.

"సుబ్బా! మీ ఆడాళ్ళు ఉత్త తిండిపోతులు. కూర్చున్న వెంటనే మెనూ కార్డు తీసేవు, పరిసరాలనైనా పరిశీలించకుండా !"

"నాకు ధమ్స్అప్, ఫ్రైడ్‌చికన్, పొటేటో మసాలా కర్రీ, ఐస్‌క్రీమ్. నీకేం కావాలో నువ్వే తేల్చుకోవలసింది", మెనూ కార్డు టేబిల్‌మీద పడేస్తూ అంది సుబ్బులక్ష్మి.

బేరర్ టేబిల్‌దగ్గర నిలబడ్డాడు. సుబ్బులక్ష్మి ఆర్డర్‌ని రిపీట్‌చేసి, పొటేటోచిప్స్, బీర్ ఆర్డరిచ్చాడు రాఘవరావు.

ఛీ! ఆ పాడు బీర్‌కన్నా ఏ లిక్కరో త్రాగ కూడదు!"

"థాంక్స్! కాని సుబ్బులక్ష్మిగారూ! ఏ రంగంలోనైనా క్రమంగా ఎదగాలి. అప్ స్టార్ట్సంటే నాకు నచ్చదు. తెలుగు నేర్చుకోడంలో ఓనామాలు ఎలానో, ఈ త్రాగేవిద్యలో బీరుతో ప్రారంభించడం అలానే. ఏమ్! ఏఫ్టర్ దిస్, "ఎస్టర్‌డే, టుడే, టుమారో" సినిమాకెళ్దాం. ఓ.కే!

"హాయిగా హోటల్లో నా భుజమ్మీద నిద్రపోదామనా !"

"పోనీ, మరెక్కడ హాయిగా నిద్దరోవచ్చు!"

"ఛీ! డర్టీమైండ్. మా అత్తయ్య ఒకామె ఉంది. రఘునాథపురం ఏరియాలో, లంకంత ఇల్లు అక్కడకు పోదాం !"

"హాయ్! ఆర్ యూ ష్యూర్, ఆర్ ఏమ్ ఐ డ్రీమింగ్! ఏఫ్టర్ బీర్ ఐ విల్ ఆర్డర్ ఫర్ ఎలార్జ్ స్కాచ్. ఏస్ అకేషన్ ఫర్ సెలబ్రేషన్ !"

"ఉత్త అమాయకత్వం, మేతతనం."


కాబరే ప్రారంభం అవడంతో సైలెన్స్ అయిపోయేరు ఇద్దరూ.


* * *

"సుబ్బా! ఈ స్థితిలో మీ వాళ్ళింటి కెళ్ళడం ... "

"ఆరంభ శూరత్వం! వెళ్దామనేసరికి కొండెక్కినట్టు సరదాపడిపోయి, తీరా వెళ్ళే వేళకు వెనుతీయడం. పద. పద వస్తామని చెప్పేను నేను."

"త్రాగిన తర్వాత ... "



"ఏం తాగావు, ఒక బీరు, రెండు చుక్కల విస్కీ. ఉత్త కబుర్ల ప్రోవు. తాగడమంటే అదా ... ఏదో ఒక బాటిల్ పూర్తి చేయాలిగాని!" ఆటో నాపి బేరమాడి తను కూర్చుని రాఘవరావును కూర్చోమంది స్త్రీలో ఉండే మదర్స్ ఇనిస్టిగ్ట్.

"అత్తయ్యా! ఈయనే రాఘవరావుగారని చెప్తుంటానే నా క్లాస్‌మేట్, రచయిత, ఉత్త మాటలప్రోవు, ఒకబీరు తాగి తాగుబోతుననేసుకునే అమాయకుడు"

"అమ్మాయి మాటలు పట్టించుకోకు బాబూ! దాని తండ్రిచ్చిన కొమ్ములు. అయిదుగురు కొడుకుల తర్వాత పుట్టిన అమ్మాయి మరీ గారాబంచేసి ఇలా తయారుచేసేడు అమ్మాయీ! అబ్బాయికి పంచ ఇయ్యవే, భోజనంచేద్దురుగాని!"

"అత్తయ్యా! నేను ఫ్రైడ్ చికన్, పొటెటో మసలాక్రీతో తిన్నాను ఈయనగారూ అదేపనిగా పొటెటో చిప్స్, గ్రీన్‌పీస్ ఆగకుండా తిన్నారు. మాకు భోజనంవద్దు. ఈ మగాడి కోగదిలో పక్కేసి జోలపాడేస్తే, మనం నీ గదిలోపోయి పడుకోవచ్చు. నాకు భలే నిద్రొస్తోంది."

రాఘవరావు సగం నిద్రలోకి జారుకుని పది నిముషాలయింది ప్రక్కమీద నడుం వాల్చడంతోనే గాఢనిద్ర పట్టేసింది

పిల్లాడి ఏడుపుతో తెలివొచ్చింది రాఘవరావుకు. బాగా తెల్లారిపోయింది ఇంతవరకూ పడుకున్నానేమిటి ? అన్న ఆలోచనలోకి జారుకోకమునుపే ఏడాది ఏణ్ణర్ధం బాబునెత్తుకుని సుబ్బలక్ష్మి రాఘవరావు వున్న గదిలోకి వచ్చింది.

## ప్రేమ చేసిన నిర్ణయం

"ఓపెన్ జోకర్! బాగా నిద్ర పట్టిందా ?"

"పట్టింది. కలలనిండా నువ్వే, నీ ఆ నీలి కురుల మబ్బులే, నవ్వుల మెరుపులే, మాటల సంగీతాలే, చేతల, మూతివిరుపుల ఉడికించే నువ్వే!"

"ఈ బాబెలా ఉన్నాడు ?"

"ఏదీ ఇలా ఇయ్యి!" బాబుని చేతుల్లోకి తీసుకున్నాడు తీసుకున్న మరుక్షణం ఆ గదినంతా వెలుగు నిండేట్టు నవ్వేడు ఆ బాబు.

"ఏమ్ ఫుల్‌కౌంట్! అమ్మాయిల్నే కాదు, పసిపిల్లల్ని కూడా మంత్రం వేసి వశపర్చుకోగలవే! చూడు నవ్వుతూ నీ చొక్కా కాలరుతో ఎలా ఆడుకుంటున్నాడో!"

"మంత్రాలు కాదు సుబ్బా! మంచితనానికి— పసితనానికి, మమతకు — స్త్రీత్వానికి మధ్య ఉండేవి విడదీయలేని బంధాలు!"

"రఘూ! ఈ అబ్బాయి నా కొడుకే!"

"సుబ్బా! . నో . యూ ఆర్ జోకింగ్, నన్ను ఆట పట్టించడానికి అబద్ధమాడుతున్నావు!"

"ఆల్‌రైట్! నువ్వు మెడికోవి, నన్ను పరీక్ష చేసి ."

"స్టాప్ ఇట్. మెడిసెన్‌లో చేరినప్పుడే హిపోక్రేట్స్ ఓత్‌ను సీరియస్‌గా తీసుకున్నవాడిని. వైద్యం చదివింది రోగాలను నయం చెయ్యడానికి, తప్పుల్ని ఎత్తి చూపించడానికి కాదు... నిన్ను చూసేది వివాహమైన తర్వాతనే, పరీక్షించడానికి కాదు, మేనును మరపించే సుఖసాగరంలో ఓలలాడడానికి ."


"వెర్రి రఘూ! ఇప్పటికీ నీకా ఆనందంమీద నమ్మకం ఉందా ?"

"నాకు నమ్మకం లేనిది ఈ పసివాడు నీ కొడుకని నువ్వు చెప్పిన అబద్ధంమీద!"

"అది అబద్ధం కాదు రఘూ! . . ఆః ఈ సంగతి రామస్వామికి కూడా తెలుసు. పెద్దమనిషి, పెద్ద మనసున్నవాడు. అందుకే నాతో స్నేహాన్ని మానమని చెప్తువచ్చేడే తప్ప నిజాన్ని చెప్పలేదు ఆస్తి చూసి నన్ను వీడి తండ్రికిచ్చి పెళ్ళి చేసేరు. మా వాళ్ళు సుఖపడ్తాననుకున్నారు. తాగుబోతు, తిరుగుబోతుతో కాపురం అనుకోలేదు ఏడాది బాగానే ఉన్నాడు. తిరిగి పాత జీవితంలో పడిపోయేడు. మేసివ్ హార్ట్‌ఎటాకొచ్చి మరణించాడు. ఆ తరువాతనే నేను ట్రాన్స్‌ఫర్‌మీద గుంటూరునుంచి ఇక్కడకు వచ్చింది. స్వంత ఊరుకు దగ్గరగా ఉండొచ్చని, ఆ పీడ కలను మర్చిపోవచ్చని ఇక్కడకు వచ్చేసాను. సారీ, రఘూ! ముందే నిజం నీకు చెప్పంటే. "

"నిజం ఎప్పుడు తెలిసినా మనసు పడిన తర్వాత వెనుదీయడం ఉండదు సుబ్బా! గతపు నీలి నీడ నీ మీద పడకుండా జాగ్రత్త పడాల్సింది నువ్వు! నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాను. ఎప్పుడు పెళ్ళన్న నిర్ణయాన్ని నీకు, మీ వాళ్ళకే వదిలి వేస్తాను .."

"బాబూ! తొందర పడకయ్యా! మనుషులెదిగినా, సంఘం ఇంకా ఎదగలేదు. ఆలోచించి నిర్ణయానికిరా! ముఖం కడుక్కో బాబు. ఫలహారం చేద్దూకాని, ఆ బాబుని ఇలా ఇయ్యి!" ★

MCA/J/51/TEL
కర్నాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్, బెంగళూరు వారి నాణ్యమైన ఉత్పాదన. మార్కెట్ చేయువారు : మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగళూరు.